కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 16 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ

5




## పాతికేళ్ల పార్టీ పేరంటానికి రండి..!

- ఇల్లెందులో వినూత్నంగా ఆహ్వానాలు
- ఆడపడుచులకు బొట్టి పెట్టి పిలుపులు
- ఎంపీ వద్దిరాజు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తదితరుల హాజరు

సన్నాయి మేళం సప్పుడు.. బాజా భజంత్రీల మోతలు.. వెంట నడిచిన మహిళా నేతలు.. కుంకుమ పూలు, కుంకుమ, గంధం, వాయినాలు.. ఇవన్నీ ఏ పెండ్లి కార్యానివో అనుకుంటే.. పప్పులో కాలేసినట్లే..! ఈ హడావిడి ఎక్కడో తెలుసుకోవాలంటే.. ఈ వార్త పూర్తిగా చదవాల్సిందే..!!

ఇల్లెందు, కెరటం న్యూస్ ప్రతినిధి

మిగతా 2లో..



## భూభారతి చట్టంతో నా జన్మధన్యం

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

3



## అర్ధరాత్రి వేళ అకాల వర్షం..

- పట్టాలిచ్చి పంటను కాపాడిన మార్కెట్ అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

3





## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు రూ. 20.19 కోట్లు విడుదల

- రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి

4

## మీ మేలు మరువను..

- స్నేహానికన్న మిన్న లోకాన లేదని చాటిన మిత్రులు..



**డోర్నకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

మహబూబాద్ జిల్లా, డోర్నకల్ మండలం, ములకలపల్లి గ్రామం, జడ్ పీ ఎస్ ఎస్ హైస్కూల్లో 2008 -2009,వ సంవత్సర లో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు అందరు కలిసి గత రెండు నెలల క్రితం నాకు ఖమ్మం నుండి తిరిగి ఇంటికి వస్తుండగా నాకు బైక్ యాక్సిడెంట్ జరిగి ఈ ప్రమాదం లో నా కాలు ఒకటి ప్యాచార్ అయింది. రెక్క అడితే గాని డొక్కా ఆడని పరిస్థితి నాది, సోషల్ మీడియా ద్వారా నా మిత్రులు తెలుసుకొని, మా ఇంటికి వచ్చి నన్ను పరామర్శించి ఆర్థికసహాయం చేసి తినటానికి అరకింట బియ్యం ఇచ్చి భవిష్యత్ లో ఎల%శీ%టి సమస్య వచ్చిన మేము ఉన్నాం అని భరోసా కల్పించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది, ఇప్పుడు ఉన్న, ఈ బిజీ ప్రపంచంలో పక్కన వాడికి ఏదైనా జరిగేతే నాకు ఎందుకు లే అనే రోజుల్లో నా ఈ క్లిష్ట పరిస్థితి నీ చూసి నా కుటుంబాన్ని ఆదుకున్నా నా మిత్రులకు మా కుటుంబ అంత రుణపడి ఉంటామని ఆ భగవంతుడి ఆశీస్సులు ఆ కుటుంబాలనీ చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నానని బాధితుడు తెలిపాడు.

## కార్మిక పక్షపాతి యర్రా శ్రీకాంత్....సీపీఎం

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**



తన జీవితాంతం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన యోధుడు యర్రా శ్రీకాంత్ అని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు.మండలంలోని మంగళ గూడెం,పల్లెగూడెం,పోలేపల్లి గ్రామాల్లో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ సంతాప సభలు ఆయా గ్రామ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సభలల్లో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు.ఖమ్మం మిర్చి మార్కెట్ సమస్యలపై 40 సంవత్సరాలుగా కార్మికుల పక్షాన పోరాడుతున్న వీరుడు యర్రా శ్రీకాంత్ అన్నారు.గ్రైన్ మార్కెట్ లోని హమాలీలను తమ కుటుంబంగా భావిస్తూ కార్మికులకు ఏ సమస్య వచ్చినా వారి వెన్నంటి ఉండి పరిష్కరించడంలో శ్రీకాంత్ సిద్ధహస్తుడన్నారు. శ్రీకాంత్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు,భూక్య నాగేశ్వరరావు,మండల నాయకులు కొప్పుల ఉపేందర్,కొప్పుల రామయ్య,మద్ది వెంకట రెడ్డి,దుండిగల రాంబాబు, మునగాల లాల్ బాబు,వెంకట్,రమేష్, శ్రీను, నాగేశ్వం రావు, లక్ష్మి,జయమ్మ,సునీత,పార్వతి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల పార్టీ పేరంటానికి రండి..!

**ఇల్లెందు, కెరటం న్యూస్ ప్రతినిధి**

సన్నాయి మేళం సప్పుడు.. బాజా భజంత్రీల మోతలు.. వెంట నడిచిన మహిళా నేతలు.. కుంకుమ పూలు, కుంకుమ, గంధం, వాయినాలు.. ఇవన్నీ ఏ పెండ్లి కార్యానివో అనుకుంటే.. పప్పులో కాలేసినట్లే..! ఈ హడావిడి ఎక్కడో తెలుసుకోవాలంటే.. ఈ వార్త పూర్తిగా చదవాల్సిందే..!!

ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కు సన్నాహకంగా ఇల్లెందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. మేళ, తాళాల నడుమ పార్టీ ముఖ్య నాయకుల ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి వరంగల్ సభకు ఆహ్వానించారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, తెలంగాణ ఉద్యమకారుడు దిండిగాల రాజేందర్ అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళా నేతలు, కౌన్సిలర్లు వెంట నడిచారు. ఇల్లెందు మున్సిపాలిటీ 7 వార్డులో గల 2 నెంబర్ బస్తీలో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.



బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తల కుటుంబాల్లో ముఖ్యులైన బజారు సత్యనారాయణ, ఎంఏ రవూఫ్, చాగర్ల సరళ, సామల రవితేజ ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి, కుటుంబ సభ్యులందరినీ వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు హాజరు కావాలని ఎంపీ వద్దిరాజు కోరారు. ఒక ప్రాంతీయ పార్టీ పాతికేళ్లుగా క్రియాశీలకంగా ప్రజల కోసం అంకితమై పని చేయడం చాలా అరుదు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ తర్వాత అంతటి ఘనత బీఆర్ఎస్ కే దక్కిందన్నారు. అందుకే.. బీఆర్ఎస్ పాతికేళ్ల సంబురం పండుగలా నిర్వహిస్తున్నామని వద్దిరాజు తెలిపారు. ఈ సభకు తాము ఊహించిన దానికంటే ఎక్కువ మంది కార్యకర్తలు తరలివస్తున్నారని చెప్పారు. ఈ సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రవిచంద్ర కోరారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం %-% 2025 అమలులోకి తీసుకువచ్చి రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను పునర్నిర్మాణం చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క గారికి, గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తరుపున, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ తరుపున, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ తరుపున, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అలాగే సీఎం రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో దేశంలో ఎక్కడా కూడా లేని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను సృష్టించి, రెవెన్యూ ఉద్యోగుల పదోన్నతులకు బాటలు వేసిన ప్రభుత్వానికి రెవెన్యూ ఉద్యోగులందరం రుణపడి ఉంటాము. భూ భారతి చట్టం - 2025 ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, , డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్, జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్షకార్యదర్శులు రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రామ్ రెడ్డి, బిక్షం తదితరులు సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



## ఖమ్మం-మహబాద్ రోడ్డుకు వనజీవి రామయ్య పేరు పెట్టాలి:వద్దిరాజు

- రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

తన జీవితం మొత్తం మొక్కలు నాటాడానికే అంకితం చేసిన పద్మశ్రీ దరిపల్లి రామయ్య ధరిత్రి ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచి ఉంటారని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇటీవలే మృతి చెందిన వనజీవి రామయ్య కు మంగళవారం రవిచంద్ర నివాళులు అర్పించారు. రెడ్డిపల్లి లోని ఆయన నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వద్దిరాజు మాట్లాడుతూ.. రామయ్య పేరు ఎప్పటికీ గుర్తుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం - మహబూబాబాద్ రోడ్డుకు వనజీవి రామయ్య మార్గ్ పేరుతో నామకరణం చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. ఖమ్మం నుంచి రెడ్డిపల్లి వరకు 8 కిమీ మేర వనజీవి రామయ్య మొక్కలు నాటారని గుర్తు చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఆ చెట్లన్నీ కూల్చేసినందున, మళ్ళీ అదే వరసలో మొక్కలు నాటి.. సంరక్షించి రామయ్య కు నివాళులు అర్పించాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. రామయ్య చరిత్ర భావి తరాలకు తెలిసేలా కర్ణాటక తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా పాఠ్య పుస్తకాల్లో ఆయన చరిత్ర ను ప్రవేశ పెట్టాలని ఎంపీ రవిచంద్ర కోరారు. జిల్లాలో కూడా ఆయన స్మారకం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.





# అర్ధరాత్రి వేళ అకాల వర్షం..

- పట్టాలిచ్చి పంటను కాపాడిన మార్కెట్ అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మంగళవారం అర్ధరాత్రి వేళ అనుకోకుండా కురిసిన అకాల వర్షానికి ఖమ్మం మార్కెట్‌లో నిల్వ చేసిన రూ.కోట్లాది రూపాయల విలువైన వ్యవసాయ ఉత్పత్తులను ఖమ్మం మార్కెట్ అధికారులు కాపాడారు. మార్కెట్ కమిటీ ఉన్నతాధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, పాలక వర్గం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు సహాయ కార్యదర్శి పోలవరపు వీరాంజనేయులు సకాలంలో స్పందించి అర్ధరాత్రి వేళ తమ నేరుగా మార్కెట్‌కు వెళ్లి సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ మేరకు మార్కెట్‌లో అమ్మకానికి తీసుకొచ్చిన మిర్చి, తదితర పంటలను కాపాడేందుకు వెంటనే టార్పాలిన్‌లు





ఇప్పించారు. వీరాంజనేయులు తమ సిబ్బందితో పంటను అమ్ముకునేందుకు గాను అక్కడే ఉన్న రైతులను సమీకరించి టార్పాలిన్‌లు ఇచ్చి పంటలను నీటితో తడిచిపోకుండా కాపాడారు. దీంతో రైతులు తమ హర్షం వెలిబుచ్చారు.

**క్షణాల్లోనే కుండపోత వాన**

మంగళవారం సాయంత్రం వరకూ వాతావరణంలో ఎలాంటి మార్పులు లేకున్నా అర్ధరాత్రి వేళ 12గంటలు దాటిన తరువాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయి చిరుజల్లులతో మొదల్కె కుండపోత వానగా మారింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్న వేళ మార్కెట్ యార్డులోకి ప్రవేశించిన సహాయ కార్యదర్శి పోలవరపు వీరాంజనేయులు సిబ్బందిని అప్రమత్తం చేయడంతో విలువైన పంటను కాపాడుకునే అవకాశం దొరికినట్టయింది. ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షంతో రైతులు తమ పంటలను కాపాడుకునే అవకాశం లభించిందని అక్కడున్న రైతులు తెలిపారు. మార్కెట్ పాలక వర్గానికి, అధికారులకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# గులాబీ దండు కదం తొక్కాలి..!

- కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి..!!
- ఎంపీ వద్దిరాజు

**ఇల్లెందు, కెరటం న్యూస్ ప్రతినిధి**

వరంగల్ లో జరిగే సభకు ఇల్లెందు నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని అన్నారు. మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియా నాయక్ అధ్యక్షతన మంగళవారం ఇల్లెందు నియోజకవర్గ పార్టీ విస్తృత సమావేశం జరిగింది. ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరంగల్ లో పది లక్షల మందితో జరిగే సభలో.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లాడుతరోనని తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఏడాదిన్నరకే ప్రజలు విసిగి, వేసారి పోయారని అన్నారు. ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేక చేతులెత్తేశారని విమర్శించారు. కేసీఆర్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని అన్నారు.







కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేద్దామని భ్రమ పడుతున్న ముఖ్యమంత్రి.. తాను కూర్చున్న కుర్చీ కూడా కేసీఆర్ పెట్టిన బిక్షే అని గుర్తెరగాలని అన్నారు. కేసీఆర్ పోరాటం చేయకపోతే ఇవాళ రాష్ట్రమే వచ్చేది కాదని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ.. వరంగల్ సభ విజయవంతానికి దిశా నిర్దేశం చేశారు. బహిరంగ సభకు హాజరయ్యే ముందు పార్టీ కార్యకర్తలంతా తమ తమ గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించుకుని బయలుదేరాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ జెడ్పీ మాజీ చైర్మన్ ఆంగోత్ బిందు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ లక్కినేని సురేందర్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సంజీవ్ నాయక్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు శీలం రమేష్, బొమ్మెర ప్రసాద్, తాతా గణేష్, లక్ష్మణ్ నాయక్, పరుచూరి వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్, జాఫర్ హుస్సేన్, జెకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌జేసీ కృష్ణను పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆర్ జే సీ కృష్ణను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.. తదితరులు అయన క్షెమ సమాచారం తెలుసుకున్నారు. ఇటీవలే వారు కాలుకి చికిత్స నిమిత్తం ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న



ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలోని వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, పార్టీ నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్ ధనాల శ్రీకాంత్, రవి నాయక్, దిలీప్ చౌదరి, సద్దాం షేక్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో నా జన్మధన్యం

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం– ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, రెవెన్యూ వ్యవస్థ కూడా తెల్లవారు ఝామున దొరగారి మదిలో మెదిలిన ఆలోచనలకు అనుగుణంగా పరిగెత్తలేకపోయారు. అందరి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ చట్టాన్ని స్వార్ధప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి గ్రామపరిపాలనాధికారుల వ్యవస్థను కూడా నాడు రద్దు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర సహచర మంత్రులు ఎంతో కృషి చేసి రూపొందించిన ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడితే బి ఆర్ ఎస్ సభ్యులు ఏ విధంగా అపహాస్యం చేశారో, అడ్డుకోవడానికి ప్రయత్నించారో గమనించాలి. అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేటితో నిలబెట్టుకున్నాం 2020 రెవెన్యూ చట్టం మూడేళ్లలో మురిగిపోగా, నేటి 2025 భూభారతి చట్టం వందేళ్లు వర్ధిల్లుతుంది. ఈ చట్టాన్ని సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు గాను 4 జిల్లాల్లోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశాం. ఖమ్మం, మెహబూబ్‌నగర్, ములుగు, కామారెడ్డి జిల్లాలను ఎంపికచేశాం. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలో అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్రంలో అన్నివర్గాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని , భేషిజాలకు పోకుండా అవసరమైన మార్పులు చేసి జూన్ 2 తేదీనాటికి సమగ్ర చట్టాన్ని ఉపయోగంలోకి తీసుకువస్తాం మే మొదటివారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాలలో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి సమస్యలను స్వీకరించి భూభారతి చట్టాన్నిపటిష్టపరుస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సవరిస్తాం. దీనికోసం ఎమ్మార్వో స్దాయిలో అధికారుల బృందం పనిచేస్తుంది చట్టాన్ని ప్రజల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం రూపొందించినా దీనిని సమగ్రంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే. పేద , దళిత, గిరిజనుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అడ్డంకులు లేకుండా భూభారతిని అమలు చేయాలని అధికారులను కోరుతున్నాను.

## కూరాకుల నాగభూషణంకు ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శ





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణంను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బి.ఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్.. ఈ సందర్భంగా అయన యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం సత్తుపల్లి వెళ్తుండగా నూతన కలెక్టరేట్ వద్ద గేదె రోడ్డుకు అడ్డంగా రాగ కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. కారులో ప్రయాణిస్తున్న నాగభూషణంకు, ఆయన భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ నేడు వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, స్థానిక కార్పొరేటర్ కూరాకుల వల్ల రాజు, నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు రూ. 20.19 కోట్లు విడుదల

- రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్



బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు రూ. 20.19 కోట్ల రూపాయిలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొదటి విడతలో పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన 70,122 ఇండ్లలో బేస్ మెంట్ పూర్తి చేసుకున్న 2019 మందికి లక్ష రూపాయిల చొప్పున రూ. 20.19 కోట్ల రూపాయిలను విడుదల చేశామని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నాకూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆటంకం ఏర్పడకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , గ్రౌండింగ్ అయిన ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తున్నామని ఇప్పటికి 13,500 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు 12 మంది లబ్దిదారులకు మంగళవారం నాడు లాంఛనంగా లక్ష రూపాయిల చొప్పున చెక్కులను అందజేశారని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమచేస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తైన వెంటనే బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామని వివరించారు.బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. కనీసం 400 ఎస్ ఎఫ్ టి కి తగ్గకుండా 600 ఎస్ ఎఫ్‌టీకి మించకుండా లబ్దిదారులు ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయడం, అధికారులకు , ప్రజాప్రతినిధులకు సమన్వయం ఉండేలా ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నామని తెలిపారు.

# దోచుకోవడం..దాచుకోవడం కాంగ్రెస్ నైజం...

- ఎమ్మెల్సీ తాతా మధు ఎద్దేవా

సీఎం ఆర్ఎఫ్ కుదింపుతో పేదలకు అన్యాయం...

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్





దోచుకోవడం.. దాచుకోవడం లక్ష్యంగా కాంగ్రెస్ పాలకులు వ్యవహరిస్తున్నారని పేదలకు పంపిణీ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల్లో తగ్గించి పేదలకు అన్యాయం చేయడం సరి కాదని ఎమ్మెల్సీ బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన సీఎం సహాయ అనేది చెక్కుల పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన 65 చెక్కులకు గాను మొత్తం 17,44,000/- విలువచేసే చెక్కులకు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదలకు సహాయంగా నిలిచే సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు విధించడం పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన శాసనమండలి సమావేశాల్లో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం సహాయ నిధి సహాయం లో పేదల ఆర్థిక స్తోమతను దృష్టిలో పెట్టుకొని ఎంత ఖర్చు చేసిన కేవలం రూ. 60 వేలే అందించే విధానాన్ని వీడి, సీఎం సహాయ నిధి పంపిణీ విషయంలో హుందాతనంతో వ్యవహరించి పేదలను ఆదుకోవాలని కోరిన ప్రభుత్వం అదే తీరును అవలంబించడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో అర్హులైన నిరుపేదలకు సీఎం ముందస్తు సహాయనిధి ఎల్ ఓ సీ, సీఎం సహాయ నిధి ద్వారా ఎంత ఖర్చు అయితే అంత అందించే ప్రయత్నంలో భాగంగా అధిక భాగం చెక్కుల రూపంలో అందించామని తెలిపారు. నేడు లక్షలాది రూపాయలు ఖర్చు అయిన కేవలం రూ. 60000 రూపాయలు మాత్రమే మంజూరు చేసే విధానాలతో ప్రభుత్వం సీఎం సహాయ నిధి పంపిణీ కొనసాగించడం పట్ల పేదలు తమతో ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి రావడం కోసం హామీలను ప్రజలకు ఏరచూపి, ప్రజలకు మోసం చేసి 420 గా నిలిచారు. మా ప్రభుత్వం శాశ్వతం కాదని గ్రహించిన ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు దోచుకోవడం దాచుకోవడం విధానంతో ముందుకు వెళ్లడం ప్రజలంతా గ్రహించారని తెలిపారు. కెసిఆర్ సంక్షేమ పాలనకు, కాంగ్రెస్ రాక్షస పాలనకు ఉన్న తేడాను ప్రజలు తెలుసుకున్నారని, అందుకే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లోకి సొంత గ్రామాల్లోకి వెళ్లలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. సీఎం సొంత గ్రామం కొడంగల్ భూముల విషయంలోనైనా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల విషయంలోనైనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రవేట్ వ్యక్తుల చేతుల్లో కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టేందుకు చేస్తున్న కుట్రను పార్టీ అధినేత కేసిఆర్ పిలుపుతో కేటీఆర్, హరీష్ రావు పోరాటంతోనే కొడంగల్ గిరిజనులకు, యూనివర్సిటీ విద్యార్థులకు మేలు జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్రం కావాల్సిందే అని కెసిఆర్ గారు ఆలోచించడంతోనే మనం తెలంగాణ రాష్ట్రం సాధించుకోగలిగామని, కెసిఆర్ స్థాపించిన గులాబీ జెండా లేకపోతే తెలంగాణ వచ్చేదా అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు, మధిర నగర పార్టీ అధ్యక్షులు కరుమూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల శ్రీనివాస్, బంక మల్లయ్య, తాతా ప్రసాద్, పేరం వెంకటేశ్వర్లు, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, దేరంగుల బ్రహ్మం, బొగ్గుల భాస్కర్ రెడ్డి, చామకూరి రాజు, ధనాల శ్రీకాంత్, లెనిన్ చౌదరి, సద్దాం షేక్, చీకటి రాంబాబు, నెమలికొండ వంశీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలనేవి ప్రభుత్వ సంకల్పమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీను నెరవేరుస్తూ కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం అని నిరూపిస్తున్న ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రి మండలి సభ్యులు అందరికి ఖమ్మం కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ , వారి చిత్ర పటాలకు పాలాభిషేకంచేసి,మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య లు మాట్లాడుతూ ఎన్నోసంవత్సరాలుగా పేరుకుపోయిన %ాజ% వర్గీకరణ మరియు ధరణి సమస్యలను కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి రోజున జీఓ విడుదల చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు,రైతులకు న్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు,ఉచిత బస్సు ప్రయాణం నుండి సాగుతున్న పాలన రిజర్వేషన్ల అమలు వరకు వచ్చామని ఆర్థిక పరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని అధిగమిస్తూ అభివృద్ధి మరియు సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేస్తూ ప్రజా మన్ననలను పొందుతున్నామని చెప్పడానికి చాలా గర్వంగా ఉందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలను నెరవేర్చి విద్యా, ఉద్యోగ, స్థానిక రాజకీయాల్లో బడుగు బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టరూపం ఇవ్వడం జరిగిందని,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా పేదబిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పిస్తున్నామని అన్నారు. రైతుకు, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసాగా ఎకరాకు, ఏడాదికి రూ.12 వేల ఆర్థిక భరోసా ఇస్తున్నామని పేదవాడి ఆకలి తీర్చడమే కాదనీ ఆరోగ్యం, ఆత్మగౌరవం కాపాడాలని సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టడ జరిగిందని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా "ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని ప్రారంభించామని, రైతు, పేద భూమికి హక్కు పై భరోసా ఇస్తూ%ా% "భూ భారతి" కి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇవ్వన్నీ చూసి ఓర్వలేక బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతకడమే కాంగ్రెస్ ప్రభుత్వ నిజమైన ఎజెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య , సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టీ ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు రషీద్, ముక్రం,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, చామకూరి వెంకటనారాయణ, ముక్తార్ జోహార, హారికా నాయుడు, జిల్లా సెల్ ఉపాధ్యక్షులు రాకేష్, నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,వాసిం, జెర్రిపోతుల అంజనీకుమార్,బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, సురేష్ నాయక్,జహీర్ భాయ్, శ్రీశైలం, సాదే శంకర్, పాషా, ఆదర్శ నాయుడు, మధు, పర్వత శ్రీనివాస్, ఉరుకొండ చంద్రిక, భవాని, లక్ష్మి రమాదేవి, సుకన్య,సమీరా,నసీమా, మరియు జిల్లా నలుమూలలనుండి విచ్చేసిన మండల ఎస్సీ సెల్ అద్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మున్నేరు, తీగల వంతెన భూ నిర్వాసితులతో జేసీ భేటీ

- అన్ని రకాలుగా ఆదుకుంటాం - సీపీఎం నేతలతో జేసీ హామీ...

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ప్రభుత్వం చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్వాసితులు, తీగల వంతెన బాధితులతో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో చర్చలు జరిపి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ 2013 సంవత్సరం ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.నిర్వాసితులకు న్యాయం తగిన న్యాయం చేయడంలో అధికారులు ఒక తీరుగా, మంత్రులు ఒక తీరుగా వ్యవహరిస్తున్నారు అని తెలిపారు. ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నగరంలోనే ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు, తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు నిర్వాసితులకు భూమి ఇవ్వడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం వద్ద రైతుల భూములు లాక్కుంటే సహించేది లేదని హెచ్చరించారు. రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి 2013 చట్టం కింద నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకోవైపు తీగల వంతెన కోసం 100 కుటుంబాలు నష్టపోతున్నారు అని వారికి కూడా తగిన విధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు తీగల వంతెన దాదాపు నయా బజార్ వరుకు రావడంతో అక్కడ చిరు షాపుల యాజమానులు నష్టపోతారని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భుక్యా శ్రీనువాసురావు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, ఖాసీం , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలకు నియోజకవర్గ ప్రత్యేక అధికారుల నియామకం..

- ఉత్తర్వులు జారీచేసిన ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా పటిష్ట పర్యవేక్షణకు




నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం నియోజకవర్గానికి జెడ్పి సిఇఓ దీక్షా రైనా, పాలేరు కు ఎస్డీసి ఎం. రాజేశ్వరి, మధిర కు జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వైరా కు డివిజనల్ పంచాయతీ అధికారి టి. రాంబాబు, సత్తుపల్లి నియోజకవర్గానికి ఎల్. రాజేంద్ర గౌడ్ లు ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఆ ఉత్తర్వుల్లో తెలిపారు. దరఖాస్తుల సర్వే, వందశాతం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తారన్నారు. పథకాల గ్రౌండింగ్ కు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని, ఒక్క ఫిర్యాదు రాకుండా ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేపట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు.